నిజామాబాద్ | కామారెడ్డి వార్త

## సంతమల్లన్న గుట్టపై మండపం మంజూరు కోసం పాలాభిషేకం




**ప్రభాతవార్త, వేల్పూర్ :**
వేల్పూర్ మండల్‌లోని అంక్సపూర్ గ్రామంలో సంత మల్లన్న గుట్టపై మండపం మంజురు కై పాలాభిషేకం. అంక్సాపూర్ గ్రామస్థులు ఆరాధ్య దైవంగా కొలిచే సంత మల్లన్న స్వామి గుట్టపై భక్తుల సౌకర్యార్థం కొరకు గౌరవ మంత్రివర్యులు వేముల ప్రశాంత్ రెడ్డి 25 లక్షల రూపాయలతో మండపం మంజురు చేయ్యడంతో సంతోషం వ్యక్తం చేస్తు అంక్సాపూర్ టీఆర్ఎస్ పార్టీ నాయకులు గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్, గౌరవ మంత్రి వర్యులు వేముల ప్రశాంత్ రెడ్డి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎడ్ల రాజేశ్వర్ రెడ్డి ఉప సర్పంచ్ రిక్క మధు, మార్కెట్ కమిటీ సభ్యులు సుంకేట పెద్ద మల్లారెడ్డి రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు దేగం రాములు, మరియు టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పోరుటి గంగాయ్య, సుంకేట చిన్న మల్లారెడ్డి చెడిమెల రవి, గడ్కోల్ సంతోష్, గడ్డం గంగారెడ్డి దత్తు, రాజేశ్వర్ కిరణ్ గంగాయ్యకిషన్ టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

**సిరికొండ, ప్రభాతవార్త**



సిరికొండ గ్రామానికి చెందిన బుడిగే మౌనికకి 60 వెయిల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును శనివారం జిల్లా ఒలింపిక్ సంఘం ఉపాధ్యక్షులు, దర్ప ల్లి జడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ అంద జేశారు. అనంతరం ఆయన మాట్లా డుతూ ముఖ్యమంత్రి సహాయ నిది పేదలకు గొప్ప అండ అని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సమ న్వయ సమితి మండల అధ్యక్షుడు ఆకుల తిరుమల్, జాగృతి రూరల్ కన్వీనర్ మల్లెల సాయి చరణ్ ,పెద్దవాల్గోట్ సర్పంచ్ గద్దల గంగదాస్, గంగాసాయిలు పాల్గొన్నారు.

## కబడ్డీ శిక్షణా శిబిరం ప్రారంభం



**ముప్కాల్, ప్రభాతవార్త :**
నిజామాబాద్ జిల్లా స్థాయి (అండర్-16) బాలబాలికల కబడ్డీ కోచింగ్ క్యాంప్‌ను శుక్రవారం రాత్రి ముప్కాల్ మండల కేంద్రంలోని క్రీడా ప్రాంగణంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అందాల లింగయ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.. చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీ వరకు క్యాంపు కొనసాగుతుందని జిల్లా కబడ్డీ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కే.గంగాధర్ తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కే గంగాధర్ సాయాగౌడ్, ప్రశాంత్, చంద్రప్రకాశ్, గ్రామ సర్పంచ్ కొమ్ముల శ్రీనివాస్, జడ్పీటీసీ బద్దం నర్సవ్వ నర్సారెడ్డి, ఎంపీటీసీ నాయకుడు పద్మ కిషన్, కో-ఆప్షన్ మెంబర్ మునిరోద్దీన్, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు ముస్కు నర్సయ్య, పీడీ రాజ్ కుమార్, ఎస్ఐ ప్రదీప్, సీనియర్ కబడ్డీ క్రీడాకారులు టీ.సాయన్న, గద్దల గంగారం పాల్గొన్నారు.

## నేడు అగ్గి మల్లన్న స్వామి జాతర మహోత్సవం



**ప్రభాతవార్త, జక్రాన్‌పల్లి:**
జక్రాన్ పల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామంలో నేడు అగ్గి మల్లన్న జాతర నిర్వహిస్తున్నట్లు గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు, ఈ సందర్భంగా గ్రామ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆలయంలో ప్రత్యేక పూజలు, రథోత్సవం, స్వామివారికి బోనాలు ఊరేగింపుతో భక్తులు గుట్ట పైకి వెళ్తారు, అన్న దాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు, ఆలయాన్ని ముస్తాబు చేసి భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు చేశామన్నారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని అన్నారు.

## జిల్లా స్థాయి మోంటెస్స్ క్రికెట్ సెలక్షన్

**ఆర్మూర్ ప్రతినిధి ప్రభాతవార్త**
నిజామాబాద్ జిల్లాలో జిల్లా స్థాయి మోంటెస్స్ క్రికెట్ సెలక్షన్ 14 వ తేదీన అనగా బుధవారం రోజున ఉదయము 10 గంటలకు నిజామాబాద్ జిల్లా పాలటెక్నిక మైదానంలో 11వ సబ్ జూనియర్ బాలబాలికలకు మోంటెస్స్ ఛాంపియన్షిప్ పోటీలకు గాను , బాల బాలికలు జట్ల కోసం ఎంపిక కార్యక్రమం చేపట్టాము. కాబట్టి తమ పాఠశాలలో క్రికెట్ క్రీడలో నైపుణ్యం గల క్రీడాకారులను ఎంపిక కార్యక్రమానికి తీసుకు రావలసిందిగా జిల్లా కమిటీ సంఘం తరపున కోరు చున్నాము. బాలబాలికలకు వయసు14, 16 సంవత్సరాల లోపు ఉండాలి.అనగా 31 డిసెంబర్ 2006 తర్వాత పుట్టిన వారే ఉండాలి. ప్రధాన కార్యదర్శి, నిజామాబాద్ జిల్లా కమిటీ సంఘం ప్రధాన కార్యదర్శి బోస్స మహేష్ సంప్రదివలసిన నంబర్స్ 89198 33851, పేర్లు ముందుగానే నమోదు చేసూకోవాలి.

## ఘోర రోడ్డు ప్రమాదం

### ముగ్గురు యువకులు మృతి



**ఆర్మూర్ రూరల్, ప్రభాతవార్త**
ఆర్మూర్ మండలం చేపూర్ గ్రామ శివారు జాతీయ రహదారిపై శనివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారు. ఆర్మూర్ మండలం చేపూర్ గ్రామ శివారులో జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఎదురుగా వస్తున్న లారీని కారు ఢీ కొట్టి ముగ్గురు యువకులు దుర్మరణం చెందారు. మృతులను నందిపేట మండలం సుభాష్ నగర్ కు చెందిన, ఉమ్మడి అశోక్, మందమోహన్ రమేష్ లుగా గుర్తించారు. వీరు కొండగట్టు అంజన్న దర్శనానికి కారులో వెళుతుండగా ఈ ప్రమాదం జరిగినట్టు తెలుస్తుంది. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## స్వర్ణోత్సవ సభకు బయలుదేరిన బీడీ కార్మికులు

**సిరికొండ, ప్రభాతవార్త**



ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలో స్వర్ణోత్సవ సభలో రెడ్ కవాతు చేయడానికి సిరికొండ మండలం గడ్కోల్ గ్రామం నుంచి బీడీ కార్మిక ఎర్రసైన్యం శనివారం రోజున బయలుదేరారు. 50 సంవ త్సరాలుగా ఎన్నో పోరాటాలు, ఎన్నో విజయాలు సాధించిన సంఘం,పోరాట స్ఫూర్తితో రానున్న కార్మిక వర్గానికి పోరాట దారి చూపడానికి ఈ స్వర్ణోత్సవ సభ తోడుపడుతుందని సీపీఐఎంఎల్ ప్రజాపందా మాజీ ఎంపీటీసీ పి.రమ అన్నారు.స్వర్ణోత్సవ సభ విజయవంతం కావాలని, ప్రజాపంతా నాయకులు భగత్ సింగ్ సాక్షిగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి మల్కి లక్ష్మి, గంగామణి, సుశీల, రామగంగు,ఐ లక్ష్మి, లలిత, బాల్ లక్ష్మి,,రాజవ్వ, రాజమణి, లావణ్య,పి రామకృష్ణ, మల్కి లింబన్న, కిషోర్, అనీష్ , కిరణ్ కట్ట రాములు,పెద్ద గంగాధర్, నిమ్మల రాములు తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ రవీందర్ సింగ్‌ను సన్మానించిన నివేదన్ గుజరాతి

**ఆర్మూర్ ప్రతినిధి, ప్రభాతవార్త**



ఆర్మూర్ పట్టణంలోని జిజి ఫౌండేషన్ కార్యాలయంలో జిజి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు లయన్ నివేదన్ గుజరాతి అధ్వర్యంలో ఇటివలే తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ చైర్మన్‌గా నియమితులైన సర్దార్ రవీందర్ సింగ్‌కి పూల మాల శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగిందని నివేదన్ పేర్కొన్నారు. అనంతరం సర్దార్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ తెలంగాన ఉద్యమ నాటినుండి నేటి వరకు పార్టీలో అనేక పదవులు చేపట్టి కరీంనగర్ ప్రజలకు సేవ చేసానాని అందుకు గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఇట్టి క్యాబినేట్ హెూదాను తన కూతురి వివాహంలో విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించి ఇట్టి హెూదాను బహుమతిగా ప్రకటించడం పట్ల హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపినారు. అదేవిధంగా ఇట్టి సన్మానము ఏర్పాటు చేసిన మిత్రులు నివేదన్ ,దయానంద్ లకు కృతజ్ఞత తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్దారి శ్రీనివాస్ ,దాచేపల్లి సంతోష్, మధుసూధన్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌తోనే దేశ పురోగతి

- కేసిఆర్ నాయకత్వమే శ్రీరామ రక్ష
- తెలంగాణ ప్రగతి దేశానికి రోల్ మోడల్
- మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి



**ముప్కాల్, ప్రభాతవార్త :**
ముఖ్యమంత్రి కేసిఆర్ జనరంజక పాలన,సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై బాల్కొండ నియోజకవర్గం ముప్కాల్ మండలం రెంజర్ల గ్రామానికి చెందిన వార్డ్ సభ్యులు సింగరి హేమంత్ వారి అనుచరులు శనివారం హైదరాబాద్ లో రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరారు. మంత్రి వారికి గులాబీ కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి వేముల మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో ఆనతి కాలంలోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిచిందని తెలిపారు. తెలంగాణ ప్రగతి దేశానికి నేడు రోల్ మోడల్ అన్నారు. తెలంగాణ లాగే తమకు అభివృద్ధి కావాలని దేశ వ్యాప్తంగా ప్రజలు కోరుకుంటున్నారని,బిఆర్ఎస్ తోనే దేశ పురోగతి సాధ్యమని మంత్రి స్పష్టం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో భారత దేశానికి కేసిఆర్ నాయకత్వమే శ్రీరామ రక్ష అని మంత్రి పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో రెంజర్ల సర్పంచ్ ఆకుల రాజారెడ్డి,ముప్కాల్ మండల ఎంపీపీ సామ పద్మా వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 'బాన్సువాడను జిల్లా కేంద్రంగా ప్రకటించాలి'

**బాన్సువాడ డిసెంబర్ 10 ప్రభాతావార్త**



బాన్సువాడ ను జిల్లా కేంద్ర ప్రకటించాలని శనివారం సిపిఐ డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా బాన్సువాడ సిపిఐ ఆఫీసులో విలేకరుల సమావేశంలో సిపిఐ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి దుబాస్ రాములు మాట్లాడుతూ బాన్సువాడను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని బిచ్కుందను రెవిన్యూ డివిజన్ చేయాలని మహమ్మద్ నగర్ ను కొత్త మండల ఏర్పాటు చేయాలనిహన్మజిపేట్, ను కూడ కొత్త మండలం చేయాలి ప్రకటించాలని ఆయన ప్రభుత్వానికి విన్నవించారు మద్నూర్ జుక్కల్ ప్రాంత ప్రజలు కామారెడ్డి కి వెళ్లాలంటే నానా రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ప్రజల సౌలభ్యం కొరకు దూర భారం తగ్గడం కొరకు 20మండలాలతోబాన్స్వాడను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని సిపిఐ పార్టీ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతుంది బాన్సువాడ నియోజక వర్గంలోని 9 మండలాలు9 మండలాలు జుక్కల్ నియోజకవర్గం లోని ప్రస్తుతం ఉన్న ఏడు మండలాలు కొత్తగా మహమ్మద్ నగర్, హను మాజిపేట్ కొత్త మండలాలుగా ఏర్పాటు చేయాలి కంగ్టి, సిర్గాపూర్ మండలాలు నూతన జిల్లాను బాన్సువాడ లో ఏర్పాటు చేయ గలరు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ డివిజన్ కన్వీనర్ డి శంకర్, సిహెచ్ రాములు, రామా గౌడ్, మొగులయ్య, గంగాధర్, వీరేశం పాల్గొన్నారు.

## సొసైటీ గోదాం నిర్మాణ పనులను పరిశీలించిన డిసిసిబి డైరెక్టర్

**బాన్సువాడ డిసెంబర్ 10 ప్రభాతవార్త**



బాన్సువాడ మండలంలోని బోర్లం గ్రామంలో బాన్సువాడ అభివృద్ధి ప్రదాత శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి, నిజామాబాద్ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు సురేందర్ రెడ్డి సహకారం, కృషి ఫలితంగా గ్రామంలో నిర్మిస్తున్న సొసైటీ గోదాం నిర్మాణ పనులను శనివారం గ్రామ ప్రజాప్రతినిధులు పరిశీలించారు. త్వరలో ప్రారంభించే విధంగా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ సంగ్రం నాయక్ మాట్లాడుతూ ఎస్ డి ఎఫ్ 10 లక్షలు, సొసైటీ ఫండ్స్ 10 లక్షలు ఇతర ఫండ్స్ ఏడు లక్షలు మొత్తం 27 లక్షలతో సుందరంగా గోదాం పనులు పూర్తవుతున్నాననపూర్తవుతున్నాయని, అతి త్వరలో ప్రారంభించేందుకు సిద్ధం చేస్తున్నామని అదేవిధంగా ప్రత్యేక ఫండ్స్ విడుదల చేసిన తెలంగాణ శాసనసభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ , గ్రామ సర్పంచ్ సరళ శ్రీనివాస్ రెడ్డి ,ఎంపిటిసి పట్లోళ్ల శ్రావణి దేవేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ నెర్రె రామలక్ష్మి, డైరెక్టర్లు మన్నె రమేష్, రంగారి , సాయిలు, నాగనాథ్, మాణిక్, బాపురెడ్డి ,నరేష్ ,మోసిన్, సిఇవో సురేందర్ రావు, పుట్టి లక్ష్మణ్ రైతుబంధుల డైరెక్టర్ దేవేందర్ రెడ్డి ,ఉప సర్పంచ్ మంద శ్రీనివాస్, అంజయ్య,సాయి బాబా, హన్మాండ్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తెలంగాణ తెచ్చుకోని మనమేం సాధించాం

### మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి

**సిరికొండ, ప్రభాతవార్త**



కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణ ఇప్పటికి 8 సంవత్సరాలు పూర్తి చేసుకున్నప్పటికి అభివృద్ధిలో ఎక్కడ ఏమి సాదించలేదని,నీళ్లు,నిధులు, నియామకాలు అనే శీర్షికతో ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్యమం చేసి తెలంగాణ సాధించి,ఇప్పుడు కనీసం రైతులను పట్టించుకున్న పాపాన పోలేదని కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు. శనివారం రోజున మండల కేంద్రంలోని లొంక రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. ముందుగా వేద పండితులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు.స్వామి వారిని దర్శించుకొని విలేకరులతో మాట్లాడారు. పక్క రాష్ట్రం ఛత్తీస్గఢ్ లో రైతులకు పండించిన పంట మద్దతు ధర నాలుగు సంవత్సరాల నుండి 2500 ఉంటే మన తెలంగాణ లో 2060 కనీస మద్దతు ధరను కూడా ఇవ్వడం లేదని,పంట పండని బీడు భూములకు రైతు బంధు అంటూ కార్యకర్తలకు లబ్ది చేకూరుస్తున్నారని,నీళ్లు మిషన్ భగీరత,3 ఎకరాలకు సాగునీరు అందిస్తానని ఇంతవరకు చప్పుడు లేదని,దేవుని దయతో వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులకు పంటలు బాగా పండుతున్నాయని, బోరు మోటార్‌లు తప్ప,ఎక్కడ 3 ఎకరాలకు సాగునీరు అని ప్రశ్నించారు. సంవత్సరానికి లక్ష ఉద్యోగాలు అన్న ఆయన 8 సంవత్సరాలలో ఎన్ని లక్షల ఉద్యోగాలు ఇచ్చారని, కులాల పేరుతో మనుషుల మధ్య వ్యత్యాసం సృష్టిస్తున్నారని, దళితబందు తో ఎంతమంది దళితులకు లబ్ది చేకూరిందని ప్రజలు ఆలోచించాలని కోరారు.తెలంగాణ వచ్చినప్పటి నుండి అన్ని కోతలే అని,విద్యుత్ కోత,నీళ్ల కోత లాంటివి ఇంకా ఎన్నో ఉన్నాయని,రానున్న ఎన్నికలలో ప్రజలు ఆలోచించి ఓట్లు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఇంచార్జి తహెర్ బిన్ హందాన్, రురల్ ఇంచార్జి కాటి పల్లి నాగేష్ రెడ్డి,మండల అధ్యక్షుడు బకారం రవి,యూత్ అధ్యక్షుడు భూషణ్ రెడ్డి,భాస్కర్ రెడ్డి, ఎర్రన్న, నర్సారెడ్డి,జాగీరపు నర్సారెడ్డి, ఆసిఫ్, గంగారెడ్డి, రాజేందర్, జెజిఆర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో దేశంలో మనమే నంబర్ వన్

### ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్



**బిక్కనూర్, ప్రభాతవార్త:**
అభివృధి, ప్రజా సంక్షేమంలో కెసిఆర్ ప్రభుత్వం దేశంలో ముందజలో వుందని ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ అన్నారు, శనివారం మండల బి అర్ యస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల వారీగా పేదల సంక్షేమం కోసం తీసుకుంటున్న చర్యలను వివరించారు, బిఆర్ఎస్ పార్టీని గ్రామ గ్రామాన మరింత బలోపేతం చేయాలని ఆయన పార్టీ ప్రజా ప్రతినిధులకు కార్యకర్తలకు సూచించారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను ప్రతి ఒక్కరికి వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా పార్టీ అధ్యక్షుడు ముజిబ్, సీనియర్ నాయకుడు వేణుగోపాల్ రావు, పార్టీ మండల అధ్యక్షుడు నరసింహారెడ్డి, ఎంపీపీ గాల్ రెడ్డి, జెడ్పిటిసి పద్మ నాగభూషణం గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ భగవంతు రెడ్డి, అన్ని గ్రామాల పార్టీ సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## రైతులకు నష్ట పరిహారం చెల్లించాలి

**కమ్మర్‌పల్లి, ప్రభాతవార్త :**



కమ్మర్‌పల్లి మండలం కోనాపూర్ గ్రామంలో రాళ్ళవాగు కింద వరద ఉధృతికి కొట్టుకుపోయిన రైతుల భూములను శనివారం రోజున ఆరెంజ్ ట్రావెల్స్ అధినేత ముత్యాల సునీల్ కుమార్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..పంటలు కొట్టుకుపోయి రెండున్నర నెలలు అయిన ఏ ఒక్క అధికారి కూడా ఇక్కడికి రాలేదని, తక్షణమే రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.మంత్రి ప్రశాంత్ రెడ్డి ఈ ప్రాంతంలో రెండు చెక్ డ్యాంలు నిర్మిస్తానని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామిని మరిచిపోయారని అన్నారు. ఒకవైపు మంత్రి కట్టిన చెక్ డ్యాంలు తెగిపోతూ రైతుల భూములు నాశనం అవుతుంటే, మరోవైపు వరద నీటిని కాపడలేక రైతుల పొలాలను నాశనం చేస్తున్నారని ఆయన అన్నారు.ఎన్నికల్లో మంత్రి ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకొని రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో రైతులు ప్రకృతి విపత్తుల వల్ల పంటలు నష్టపోయేవారని, ప్రశాంత్ రెడ్డి హయాంలో భూములే నాశనం అవుతున్నాయని వారు చేసే నాసిరకం పనులకు ఇదే నిదర్శనమని ఆయన అన్నారు.కార్యక్రమంలో కోనాపూర్ రైతులు, సునీల్ సేన సభ్యులు పాల్గొన్నారు.

# ఫీజు బకాయిలను విడుదల చేయకపోతే ప్రగతి భవన్‌ను ముట్టడిస్తాం

**- నిజాంసాగర్ చౌరస్తాలో 3,500 మంది విద్యార్థులతో భారీ ధర్నా**

**- టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్రఅధ్యక్షులు పర్లపల్లి రవీందర్**

**- టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు**



**కామారెడ్డి ప్రభాతవార్త, డిసెంబర్ 10**

పెడింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని టిఎన్ఎస్ఎఫ్ అధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో కొత్త బస్టాండ్ నుండి నిజాంసాగర్ చౌరస్తా వరకు 3500 మంది విద్యార్థులతో ర్యాలీ,ధర్నా ను నిర్వహించరు. ఈ సందర్భంగా టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పర్లపల్లి రవీందర్,టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎన్‌బాలు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలు, స్కాలర్ షిప్ బకాయిలు దాదాపు 3300 కోట్లు నిధులు విడుదల చేయక పోవడం వలన రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఇంటర్ డిగ్రీ పీజీ ప్రొఫెషనల్ కళాశాలల విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న ఈ ప్రభుత్వాన్ని రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజలే గద్దె దింపుతారు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఫీజు బకాయిల మీద ఆధారపడి చదువుకుంటున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబిసి, మైనారిటీ విద్యార్థులను విద్యకు దూరం చేసే దురుద్దేశంతో ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి పాలన చేస్తున్నారని,గత 2 సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో,వివిధ కోర్సులను పూర్తి చేసినటువంటి విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా ప్రైవేటు కళాశాల యాజమాన్యాలు ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఉప ఎన్నికల మీదున్న శ్రద్ధ విద్యార్థుల మీద లేదని అన్నారు. ఎక్కడో ఉన్న హర్యానా, బీహార్ రాష్ట్రాల్లో ఉన్న రైతుల బాధలు కనిపిస్తున్న ముఖ్యమంత్రి కి మరి తెలంగాణ రాష్ట్రంలో ఉన్న విద్యార్థుల బాధలు ఎందుకు కనిపించట్లేదని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ హాస్టల్లో పరిస్థితి దారుణంగా ఉందని,సరైన వసతులు లేక, మెస్ చార్జర్ లు పెంచక పోవడంతో పౌష్టికాహారం అందకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ హాస్టళ్లు నరక కూపాలుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని లేదంటే రాష్ట్రవ్యాప్తంగా టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని, అదేవిధంగా ప్రగతి భవన్ ముట్టడిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు కుంభాల లక్ష్మణ్ యాదవ్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.జె.శివ,మనోహర్ పటేల్,రాష్ట్ర కార్యదర్శులు యూసుఫ్ బిన్ అబూద్, సవీంద్ర చౌహన్, పటోళ్ల మహిపాల్ రెడ్డి,కరీంనగర్ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి మోతె రాజిరెడ్డి,రాష్ట్ర కార్యనిర్వాహన కార్యదర్శి సచిన్, అంజల్ రెడ్డి, అవద్, మాస్, అవెస్, రాజు, శ్రీనివాస్, రవళి, సంధ్య, మమత, రజనీ పెద్ద సంఖ్యలో ఇంటర్, డిగ్రీ కళాశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# యువకుడు అదృశ్యమై నెలలు గడుస్తున్న అధికారులకు పట్టింపులేదా

## బీజేపీ నాయకుడు యెండల లక్ష్మీ నారాయణ



**బోధన్,డిసెంబర్10 ప్రభాతవార్త :**

యువకుడు అదృశ్రమై నెలలు గడుస్తున్న అధికారులకు పట్టింపు లేదా అని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండల లక్ష్మీ నారాయణ ప్రశ్నించారు. బోధన్ మండలం ఖండ్గావ్ గ్రామానికి చెందిన యువకుడు శ్రీకాంత్ 3నెలలుగా ఆచూకీ లేదని తెలిసి, శనివారం బీజేపీ బోధన్ మండల అధ్యక్షుడు పోశెట్టితో కలసి ఖండ్గావ్ గ్రామంలోని శ్రీకాంత్ తల్లిదండ్రులను పరామర్శించారు. జరిగిన సంఘటనలపై ఆరా తీసి, బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పి, న్యాయం చేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎండల మాట్లాడుతూ యువకుడు శ్రీకాంత్ అదృశ్యమై 3నెలలు గడుస్తున్న ఇంతవరకు పోలీసులు ఆచూకీ కనుక్కోలేక పోవడంలో ఆంతర్యమేంటని ప్రశ్నించారు. శ్రీకాంత్ ఇంటికి వచ్చి, ఆయన తల్లిదండ్రులను బెదిరించిన వ్యక్తులను సరైన రీతిలో విచారిస్తే అసలు విషయాలు వెలుగులోకి వస్తాయని అన్నారు. పోలీస్ అధికారుల మీద ఒత్తిడి తీసుకొస్తున్న తెర వెనుక ఎవరున్న, నిందితుడిగా భావించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. యువకుడు అదృశ్యమైన రోజు అనుమానితులతో పోలీసు అధికారి విందు చేసుకోవడం పలు అనుమానాలకు తావిస్తుందని ఆరోపించారు. వెంటనే సమగ్ర దర్యాప్తు చేపట్టి శ్రీకాంత్ ఆచూకీ కనుక్కుని, భాదితులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, అశోక్ గౌడ్, ప్రవీణ్, నర్సింలు, విఠల్ పటేల్, బాబు, విజయ్ కుమార్, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం



**బోధన్,డిసెంబర్10 ప్రభాతవార్త :**

బోధన్ ఎమ్మెల్యే షకీల్ అమెర్ కుటుంబ సభ్యులు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులకు ఆర్థిక సహాయం చేసి ఆదుకున్నారు. నియోజకవర్గంలోని నవిపేట్ మండలం జన్నేపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ రంజానీ కుటుంబ సభ్యులకు అయిలాపూర్ గ్రామం వద్ద శుక్రవారం రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ విషయం తెలిసిన వెంటనే బోధన్ ఎమ్మెల్యే షకీల్ అమెర్ స్పందించి, తమ వ్యక్తిగత సహాయకుడు అఖిల్ తో మెరుగైన వైద్యం కోసం సన్ రైస్ హాస్పిటల్ చేర్పించడం జరి గింది. భాదితునితో ఎమ్మెల్యే షకీల్ మాట్లాడి వైద్య ఖర్చులకు 20,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఎమ్మెల్యే సతీమణి అయేషా ఫాతిమా శక్కర్ నగర్ కు చెందిన నవీన్ కుమార్ కు వైద్య సహాయం కోసం 20,000 రూపాయలను, ఎమ్మెల్యే సోదరుడు మున్సిపల్ వైస్ చైర్మన్ సోహైల్ 25,000 రూపాయలను తన వంతుగా ఆర్థిక సహాయం అందచేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పిడిఎస్‌యు రాష్ట్ర కోశాధికారిగా జి.సురేష్



**కామారెడ్డి ప్రభాతవార్త, డిసెంబర్ 10**

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్‌యు రాష్ట్ర 22వ మహాసభలు డిసెంబర్ 7, 8 తేదీలలో హైదరాబాదులో జరిగా యని ఆ సంఘం కామారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి కృష్ణ అన్నారు. ఆ రాష్ట్ర మహాసభలలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో పి.డి.ఎస్.యు బలమైన విద్యార్థి ఉద్యమాలు నిర్మించినందుకు కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు జి.సురేష్‌ను రాష్ట్ర కోశాధికారిగా మహాసభలలో ఏకగ్రీవంగా ఎన్ను కోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు తనపై నమ్మకంతో రాష్ట్ర కోశాధికారిగా నియ మించినందుకు బాధ్యతతో కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై సంక్షేమ హాస్టల్లో నెలకొన్న సమస్యలపై నిరంతరం పోరాటం కొనసాగిస్తామని అన్నారు. అనంతరం జిల్లా కమిటీ సభ్యులు మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా నుండి రాష్ట్ర నాయకత్వ%శీ% లో చోటు దక్కినందుకు హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ దరఖాస్తులకు నేడు చివరి రోజు



**ఆర్మూర్ రూరల్, ప్రభాతవార్త**

శనివారం రోజు ఎమ్మెల్యే జీవన్ అన్న ఆదేశాలనుసారంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి డబుల్ బెడ్ రూమ్ కి సంబంధించిన దరఖాస్తులకు చివరి రోజు సందర్భంగా మున్సిపల్ ఆర్మూర్ పట్టణంలో గల మున్సిపల్ ఆఫీసు, మామిడిపల్లి, పెర్కిట్ నందు మూడు చోట్ల అర్హులు కలవారు దరఖాస్తులు తీసుకోవడం జరిగింది. దీనికి కచ్చితంగా రేషన్ కార్డు జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ ,ఇన్కమ్ సర్టిఫికెట్ , కాస్ట్ సర్టిఫికేట్ ఇవ్వాలని సూచించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పండిత్ వినిత పవన్ ,మున్సిపల్ అధికారులు సిబ్బంది హాజరు కావడం జరిగింది. దరఖాస్తులకు చివరి రోజు కావడంతో ఆర్మూర్ ప్రాంతంలో ఉన్నటువంటి ప్రజలు ఈరోజు ఆర్మూర్, మామిడిపల్లి, పెర్కిట్ లో దరఖాస్తు ఫారాలను అందజేశారు.

# వృద్ధురాలు అదృశ్యం మిస్సింగ్ కేసు నమోదు



**బిక్కనుర్, ప్రభాతవార్త:**

వృద్ధురాలు అదృశ్యమైన ఘటన మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఎల్లవ్వ (56) బుధవారం ఇంటి నుండి వెళ్లిపోయింది. కుటుంబ సభ్యులు చుట్టుప్రక్కల, బంధువుల వద్ద ఎంత వెతికినా ఆచూకీ లభించక పోవడంతో శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సబ్ ఇన్స్పెక్టర్ ఆనంద్ గౌడ్ తెలిపారు.

# పేదవాడి కడుపు నింపే బియ్యంలో దోపిడా

**బాన్సువాడ డిసెంబర్ 10 ప్రభాతవార్త**

పేదవాడి కడుపు నింపే బియ్యంలో దోపిడియా అని ఏ ఐ యు డబ్ల్యూ సి రాష్ట్ర అధ్యక్షులు కోడలు సురేష్ శనివారం ఓ ప్రకటనలో ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రేషన్ బియ్యంలో అక్రమాలు డీలర్ల దోపిడీ అధికారులకు పట్టదా, వినియోగదారులకు సన్నబియ్యం ఇస్తామని చెప్పిన కేసీఆర్ ఆరు నెలలు గా నూకలు కలిపిన దొడ్డు బియ్యం ఎందుకు ఇస్తున్నారని అన్నారు.రేషన్ వినియోగదారుల కు ఇవ్వాల్సిన సన్నబియ్యం ఎటుపోతున్నాయని తెలిపారు.రేషన్ డీలర్లు తుకంలో సంచి బరువుని కలిపి తూకం వేస్తున్నారని అలా వేయడం తో లబ్ధిదారులకు కార్డుకు కిలో తక్కువ పొందుతున్నారని మండిపడ్డారు.పేదవాడికి కడుపు నింపే బియ్యంలో ను దోపిడీని ఇంతక్కన్న దౌర్భాగ్యం ఏముందని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ప్రతి పథకం అవినీతి అక్రమాలతో నిండిపోయిందని అన్నారు.అక్రమాలు అధికారుల అండదండలతో జేరుగుతున్నాయా అని మండిపడ్డారు.ఇంత జరుగుతున్నా అధికారులు ఎందుకు చోద్యం చూస్తున్నారని కొడాలి సురేష్ అన్నారు.

# పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడి

## 11 మంది అరెస్టు

**ఆర్మూర్ ప్రతినిధి ప్రభాతవార్త**

ఆర్మూర్ పట్టణంలోని పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ టీమ్ దాడి, నిందితుల అరెస్టు చేసినట్లు పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు శనివారం పోలీసులు తెలిపారు. నిజామాబాద్ పోలీస్ కమీషనర్ కె.ఆర్. నాగరాజు, ఐ.పి.యస్ ఉత్త ర్వుల మేరకు టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ మరియు వారి సిబ్బంది ఆర్మూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రామనగర్ కాలనిలో నమ్మదగిన సమాచారం మేరకు కొందరు వ్యక్తులు పేకాట నిర్వహింస్తున్నారని తనిఖీ చేయగా సుమారు రూ? 24,990/- రూపాయల ( ఇరవై నాలుగు వేయిల తొమ్మిది వందల తొంబై రూపాయలు ), 10 సెల్ఫోన్లు పట్టుకొని ఆర్మూర్ పోలీస్ స్టేషన్ యందు అప్పగించడం జరిగింది. పేకాట స్థావరం వద్ద నుంచి పోలీసులు 24,990/ నగదును, 10 సెల్ ఫోన్ లను పేక ముక్కలను స్వాధీనపరుచుకున్నట్లు టాస్క్ ఫోర్స్ పోలీసులు తెలిపారు.

# నేడు ఊట్పల్లిలో మల్లన్న జాతర మహోత్సవం



**బోధన్ రూరల్, డిసెంబర్10 ప్రభాతవార్త :**

బోధన్ మండలం ఊట్పల్లి గ్రామంలోని మల్లన్న గుట్టపై కొలువుదీరిన మల్లన్న స్వామి ఆలయం దగ్గర జాతర మహోత్సవం నిర్వహిస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు. ఏటా మార్గశిర మాసంలో పౌర్ణమి తర్వాత వచ్చే మొదటి ఆదివారం మల్లన్న స్వామి జన్మదిన వేడుకలు చేపట్టడం జరుగుతుందని, ఆరోజే మల్లన్న స్వామి పద్మావతి అమ్మ వార్ల కళ్యాణ మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరుపనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# మల్లన్న స్వామి జాతర ప్రారంభం



**సిరికొండ, ప్రభాతవార్త 10**

మండల కేంద్రంలో శనివారం రోజున మల్లన్న స్వామి జాతర సంబరాలు ప్రారంభమయ్యాయి.స్వామి వారి జాతర మహోత్సవం రెండు రోజులు ఉంటుందని,ప్రతి సంవత్సరం డిసెంబర్ నెలలో ఈ జాతర మహోత్సవం జరుపుకుంటారని గొల్ల,కుర్మలు తెలిపారు.ఆదివారం రోజున పెద్ద పట్నాలు,స్వామి వారి కల్యాణం,అగ్ని గుండం తదితర కార్యక్రమాలు వుంటాయని,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు కాగలరని కోరారు.ఈ కార్యక్రమంలో రాచపల్లి ఒగ్గు సదానందం,మల్లేష్,యదన్న బృందం మల్లన్న చరిత్ర కథ ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో బొందరి రంజిత్, రాజు, చిన్నారెడ్డి, బాలరాజు,నాగేష్,నవీన్,మల్లేష్,రామలింగం కులబాంధవులు వున్నారు.

# విద్యార్థులకు దుస్తులు పంపిణీ

**బాన్సువాడ ప్రభాతవార్త**

తెలంగాణ తల్లి కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ 76వ జన్మదినాన్ని పురస్కరించుకొని వర్ని మండలం కూనిపూర్ అంగన్వాడి కేంద్రంలో పీసీసీ డెలిగేట్ డాక్టర్ కూనీపూర్ రాజారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పిల్లలకు డ్రెస్సులు, పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అనంతరం కూనిపూర్ రాజారెడ్డి మాట్లా డుతూ తెలంగాణ ప్రజల చిరకాల కోరిక నెర వేర్చిన తల్లి సోనియమ్మ పుట్టినరోజు వేడుకలు చిన్నపిల్లల మధ్య ఏర్పాటు చేసి నిండు నూరేళ్లు సోనియా గాంధీ ఆయురారోగ్యాలతో ఆరోగ్యంగా ఉండాలని భగవంతుని కోరడమైనది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శశికళ, బాన్సువాడ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బోయిడి లక్ష్మణ్, అంగన్ వాడి టీచర్ పద్మ, మురళీకృష్ణ సార్,సంగీత టీచర్, గ్రామస్తులు సాయాగౌడ్, రాజేశ్వర్, నారాగౌడ్, వెంకట్‌గౌడ్, సుధాకర్,సాయిలు పాల్గొన్నారు.

# టీఆర్ఎస్ పార్టీ ఖేల్ ఖతం.. దుకాణం బంద్



**ఆర్మూర్ రూరల్, ప్రభాతవార్త**

భారతీయ జనతా పార్టీ ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు జెస్సు అనిల్ కుమార్ అధ్యక్షతన నిర్వహించినటువంటి పాత్రికేయుల సమావేశానికి ముఖ్య అతిథిగా బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు శ్రీ ఇంద్రసేనారెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ఉద్యమ పార్టీగా చెప్పుకునే టీఆర్ఎస్ “ఖేల్ ఖతం దుకాణం బంద్” అన్నట్లుగా ప్రజల్లో టిఆర్ఎస్ అంటేనే చీదరింపు రావడంతో టిఆర్ఎస్ పేరును బిఆర్ఎస్ గా మార్చినంత మాత్రాన, ఎవరో జాతకుడు చెప్పినట్లుగా పేరు మార్చుకున్నంత మాత్రాన అది జాతీయ పార్టీగా మారదని. రాష్ట్రంలో మారవలసింది పార్టీ పేరు కాదని, పేద ప్రజల జీవితాలు మారవలసిన అవసరం ఉందని. తెలంగాణ దేని కోసమైతే సాధించామో “నిధులు-నీల్లు నియామకాలు” ఇవ్వవలసిన అవసరం ఉందని. అవి వదిలేసి అవినీతి కొరలో కూరుకుపోయినటువంటి టిఆర్ఎస్ పేరు మార్చుకోవడం పూర్తిగా మూర?త్వమని. కెసిఆర్ బాటలోనే తన తనయుడైన కేటీఆర్ సైతం ఉదయం లేవగానే అబద్ధాలు మరియు పచ్చి బూతులు మాట్లాడడంలో తండ్రికి మించిపోయాడని. రాష్ట్రంలో అభివృద్ధిని గాలికి వదిలేసి రాజకీయాలు చేయడమే తప్ప ఏమీ చేతకానటువంటి సోమరులుగా ఈరోజు టిఆర్ఎస్ బీఆర్ఎస్ గా కాకుండా వీఆర్ఎస్ తీసుకున్నదని. ఎన్ని పేర్లు మార్చుకున్న, ఈ పేరు రాసుకున్నా తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వం మాత్రమేనని ఈ సందర్భంగా తెలియజేయడమైనది. బిజెపి రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి, బిజెపి బాల్కొండ అసెంబ్లీ నాయకులు ఏలేటి మల్లికార్జున్ రెడ్డి, ఆర్మూర్ అసెంబ్లీ నాయకులు కంచెట్టి గంగాధర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అవినీతి, అక్రమాలకు అడ్డా గా మార్చిన ఘనత కేసిఆర్ కు మాత్రమే దక్కుతుందని. రాష్ట్రంలో యదేచ్ఛగా అక్రమ మైనింగ్ కార్యకలాపాలు జరుగుతున్నాయని. ప్రధానంగా నిజామాబాద్ జిల్లాలో మైనింగ్ అక్రమ తవ్వకాలు జరగడంతో నాలుగు నుండి ఐదు లక్షల వరకు విద్యుత్తు బిల్లులు వస్తున్నాయని. ఈ మైనింగ్ వ్యాపారులు విద్యుత్ బిల్లులు సైతం కట్టకున్నా రాష్ట్ర ప్రభుత్వం చూసి చూడనట్టుగా ఉదారంగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసమని. జిల్లాల్లో 10 లక్షల క్యూబిక్ మీటర్ల వరకు అక్రమ మైనింగ్ జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం తెలంగాణ ప్రజలను మోసం చేయడమేనని. ఈ అక్రమ మైనింగ్ ల విషయంలో సంబంధిత అధికారులు అక్కడికి వెళ్లి వారి వద్ద ఉన్న మిషనరీ తో పరిశీలించే అవకాశమున్న, రాష్ట్ర ప్రభుత్వం అండదండలు ఉండడం కారణంగా అక్కడికి వెళ్లి పరిశీలించే ధైర్యం ఏ ప్రభుత్వ అధికారి కూడా చేయడం లేదని. దీనితో యదేచ్ఛగా ప్రభుత్వం యొక్క కనుసండ్లలోనే ఈ మైనింగ్ అక్రమ దందా జరుగుతాఉందని. ఈ మైనింగ్ వ్యాపారం చేయాలంటే ప్రభుత్వం అనుమతులే కాకుండా పర్యావరణ సంబంధించినటువంటి క్లియరెన్స్ కూడా అవసరమని. ఈ యొక్క ఎన్విరాన్మెంటల్ క్లియరెన్స్ లేనిదే ప్రపంచంలో ఏ దేశం కూడా మైనింగ్ తవ్వకాలకు అనుమతి ఇవ్వదని. కానీ తెలంగాణ రాష్ట్రంలో ఎటువంటి అనుమతులు లేకుండానే పర్యావరణం కలుషితం అవుతున్నప్పటికీ యదేచ్ఛగా తవ్వకాలకు అనుమతినివ్వడం రాష్ట్రం ఎంత అవినీతి కూపంలో దిగజారిపోయిందో చెప్పవచ్చని.ఈ యొక్క మైనింగ్ 2016 లోనే లీజుకు తీసుకొని ఇప్పటివరకు కూడా యదేచ్ఛగా అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయని. అంతేకాకుండా సుప్రీంకోర్టు తెలిపినటువంటి సూచనలను సైతం పాటించకుండా అక్రమ మైనింగ్ కార్యకలాపాలు సాగిస్తా ఉన్నారని. దీనిపై త్వరలో న్యాయపోరాటం చేస్తూ న్యాయాలయాన్ని ఆశ్రయిస్తామని. అక్రమ మైనింగ్ వెంటనే ఆపకుంటే ప్రజల్లో చైతన్యం చేసి ఈ అక్రమ మైనింగ్ దందాలను ఆపుతామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించడమైనది. ఈ పాత్రికేయ సమావేశం అనంతరం బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ శాసనసభ్యులు శ్రీ ఇంద్రసేన రెడ్డి భారతీయ జనతా పార్టీ ఆర్మూర్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో పట్టు శాలువాతో ఘనంగా సన్మానించడమైనది. ఈ సమావేశంలో బిజెపి ఆర్మూర్ అసెంబ్లీ కన్వీనర్ పాలెపురాజు, బిజెపి జిల్లా కార్యదర్శి నిమ్మల శ్రీనివాస్, కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షులు నూతుల శ్రీనివాస్ రెడ్డి, బిజెపి ఆర్మూర్ పట్టణ ప్రధాన కార్యదర్శులు ఆకుల రాజు, దుగ్గి విజయ్ బిజెపి మరియు వివిధ మూర్చాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టిన రోజున పేదలకు బియ్యం పంపిణీ



**ఆర్మూర్ రూరల్, ప్రభాతవార్త**

శనివారం రోజు ఆర్మూర్ పట్టణంలోని లక్ష్మీనారాయణ మందిరంలో సంతని ధర్మేందర్ పుట్టినరోజు సందర్భంగా (ఎస్ ఎస్ కె)యువజన సమాజ్ అధ్యక్షులు కార్యదర్శులు జీవి ప్రశాంత్ ,విశ్వనాధ్, శ్రీను,రాజేష్ ఆధ్వర్యంలో 100 మంది పేదలకు బియ్యం పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షత్రియ నిరుపేద కుటుంబ సభ్యులకు నిత్యావసరాలు వస్తువులను అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో (ఎస్ ఎస్ కె) సమాజ్ అధ్యక్షులు హజరి అంతాజి మదన్మోహన్, ఉపాధ్యక్షులు బచ్చేవాళ్ రెడ్డి ప్రకాష్, కార్యదర్శి బారడ్ గంగ మోహన్, సమాజ్ సభ్యులు సంతని విజయ్, సుకేష్ వర్మ, బారడ్ కిరణ్,యువజన సమాజ్ కోశాధికారి కర్తన్ విశాల్ యువజన సమాజ్ సభ్యులు బారడ్ పవన్, పోహర్ కిరణ్, చౌల్ రామ్ రాజ్, సత్పుతే సందీప్ పాల్గొన్నారు.

# గిరిజన యువకుడి కవితా సంపుటికి గుర్తింపు

**ఎంఏ తెలుగు సిలబస్లో చేర్చిన**

**ఆంధ్ర విశ్వవిద్యాలయం**

**వివేక్ నగర్ తాండ వాసి ఘనత**




**డిచ్‌పల్లి ప్రభాతవార్త 10 డిసెంబర్**

పట్టుమని వంద ఇళ్లు కూడా లేని గిరిజన తండా అది. కూరగాయలు పండించి సమీప పట్టణాలకు వెళ్లి అమ్మితేనే అక్కడి వారికి పూట గడిచేది. అలాంటి కుటుంబంలోనే జన్మించిన. రమేష్ కార్తీక్ నాయక్. గిరిజన సాహిత్యంలో తన కంటూ గుర్తింపు తెచ్చుకున్నారు. 24 ఏళ్ల ఈ యువకుడు తన 20వ ఏట రాసిన కవితా సంపుటి ‘బల్దేర్ బండి’లోని జారేర్ బాటి కవితను కాకతీయ విశ్వవిద్యాలయం అటానమస్ కళాశాల డిగ్రీ 5వ సెమిస్టర్ సిలబస్ లో రెండేళ్ల కిందటే పెట్టారు. తాజాగా ఈ సంపుటికి మరో గుర్తింపు లభించింది. ఈ విద్యా సంవత్సరం నుంచి ఆంధ్ర విశ్వవిద్యాలయం (ఏయూ)లో ఎంఏ తెలుగు 4వ సెమిస్టర్ సిలబస్ లో దాన్ని పొందుపరిచారు. రెండో యూనిట్లోని మూడో పాఠ్యాంశంగా దీనిని చేర్చినట్లు వర్సిటీ తెలుగు విభాగం అధిపతి’ వార్త %=జ% రాథోడ్ తిర్మల్ నాయక్ తో చెప్పారు.

**చిత్రలేఖనం నుంచి సాహిత్యం దిశగా...**

రమేష్ కార్తీక్ నాయక్. నిజా మాబాద్ జిల్లా జక్రాన్ పల్లి మండలం వివేక్ నగర్ తండా. ఈ కుటుం బానికి తల్లిదండ్రులు చేసే వ్యవసాయమే ఆధారం. పాఠశాలస్థాయి నుంచి చిత్రాలు గీస్తూ, చిత్ర వ్యాఖ్యలు రాసే అలవాటు కాస్తా ఆయనను సాహిత్యంవైపు నడిపించింది. చిన్న తనంలో తాను రాసిన కవితలతో కూడిన సంపుటి 2018 డిసెంబరులో పుస్తకంగా వెలు వడింది. గిరిజనసాహిత్యంలో ఈయన రాసిన విషాద గీతం (ధావ్లో) కథా సంపుటి కూడా గత ఏడాది ఆగస్టులో విడుదలైంది. పేదరికంలో పుట్టిన రమేష్ టీటీసీ పూర్తయ్యాక.. దూర విద్య ద్వారా బీఏ, ఆంగ్లంలో ఎంఏ కోర్సులు పూర్తిచేశారు. చదువుకునే రోజుల్లో పార్ట్ టైంగా క్యాటరింగ్ పనులకు వెళ్తూ పుస్తకాల ఖర్చులు సంపాదించుకొన్నారు.